# పసివాడు

"సరూ! త్వరలోనే నీ పెళ్ళి అని విన్నాను."

"మా అమ్మ తొందర. వస్తున్నారు. వెళుతున్నారు."

"అన్నిటికీ వంకలు పెడుతున్నావుట. ఏం కోరికలో నాతో అన్నా చెప్పు మరి. ఎలాటివాడు కావాలి?"

"చాల్లే సత్యవతీ; అమ్మ అడగమన్నదా నిన్ను?"

"పోనీ గానీ, నా మనసులో కోరికలు చెప్పనా? ఆస్తి, అందం, అన్నీ అలా ఉంచి, నా సంగతేతప్ప ఇంక ఏ సంగతీ ఆలోచించనివాడు నాకు రావాలని ఉంది. ఏమయిపోతానో మరి. నాకూ సంబంధాలు చూస్తున్నారు మావాళ్ళు."

"నీ కోరికలు బాగున్నాయి. అవన్నీ కలలు, గాలిమేడలు."

"అలాటి వాళ్ళు ఉండరనా?"

"ఎక్కడో నూటికి ఒకరు ఉన్నావో లేదో నాకూ నీలాగే ఉంటుంది. కాని సాధ్యంగాని గాలిమేడలు అంతే. బాధలు పెట్టకండా ఉంటే అంతే చాలు బాబూ."

"అంతేలే కాని ... సరూ ... దేవుడు దయతలిస్తే అనుకున్నట్లు జరగకూడదా అని పిస్తూ ఉంటుంది.

"ఏవిటే అమ్మాయి. యింకా అలాగే ఉన్నావు సత్యవతీ! దాన్ని కాస్త ముస్తాబు చెయ్యమ్మా నేచెబితే కస్సుమంటుంది. వస్తున్నారేమో.

"పిన్నీ ఎవరావస్తున్నదీ పెళ్ళివారా? నేముస్తాబయే వచ్చాగా నన్నే చూపించూ"

"అవునమ్మా" అంటూ ఇద్దరూ విరగబడి నవ్వటం చూసి.


"సరూ, నవ్వులు చాలించి పైకివెళ్ళు" అన్నాడు కోపంగా వెంకటరావు.

పెళ్ళివారు బండీ దిగటంచూసి తులశమ్మ వెంకటరావు తొందరగా పనివాళ్ళకి పనులు పురమాయించి ఎదురుగా వెళ్ళి పిలుచుకు వచ్చారు.

పెళ్ళికొడుకు కుర్చీమీదా, ఆ వ వాళ్ళంతా తివాసీపైనా కూచున్నారు. తులశమ్మ లేని నవ్వు తెచ్చుకుని ఆ మాటా ఈ మాటా మాట్లాడుతూ ఉండగా" సరూని పిలు అన్నాడు వెంకటరావు, అల్లుడి అర్హత అతనిలో పరీక్షగా చూస్తూ. సత్యవతి సరూని పిలుచుకువచ్చి తులశమ్మ వెనకాల కూచుంది. సరోజ నిలబడటంచూసి పిల్ల ఎవరా అన్నట్లు ఇద్దర్నీ పరీక్షగా చూసింది పెళ్ళికొడుకు తల్లి.

"కూచో అమ్మాయి. ఇదే మా సరోజ, ఆ పిల్ల దీనితోటి చదువుతూ ఉంది. ఈ ఏటితో బి.ఏ. అయిపోవాలి మరి." అంటూ అనవసరంగా నవ్వుతూ పెళ్ళికొడుకుని చూసింది.

"రెండేళ్ళనించీ పిల్లని చూస్తునే ఉన్నాను మావాడికి నచ్చిన పిల్ల కనపడింది కాదు" అన్న మాటలువిని తులశమ్మ నేల చూస్తూ ఆలోచనగా ఉండి పోయింది.



"ఏమండోయి పెళ్ళికొడుకుగారూ! మా సరూ నచ్చకపోతే ఇక్కడే చెప్పేసి వెళ్ళండి." అన్నది సత్యవతి. అంతా నవ్వారు. సరోజమాత్రం కోపగించుకుని ముఖం అదోలాపెట్టి వచ్చిన అబ్బాయిని పరీక్షగాచూసి పైకి వెళ్ళిపోయింది.

*  *  *

అనుకున్న లగ్నానికి అతివైభవంగా సరూకి పెళ్ళి జరిగింది. పిల్ల, పిల్లవాడు చిలకా గోరింకల్లా ఉన్నారన్నారు అందరూను. సరూమెళ్ళో అత్తవారు పెట్టిన నగలని పరీక్షచేస్తూ "అదృష్టవంతురాలివి సరూ" అన్న సత్యవతి మాటలకి "నేను మాత్రం అదృష్టవంతుణ్ణికాదా సత్యవతీ" అంటూ గదిగుమ్మం లోపలికి వచ్చాడు ప్రసాదరావు.

సరూ అత్తవారింటికివచ్చి మూడు నెలలయింది. మరిది రామంకి మరదలు శారదకీ వదినగారంటే ఎంతో అభిమానం, గౌరవము, ఆఇంట్లో అందరికీ సరూ ప్రేమ పాత్రురాలయి నవ్వుతూ లక్ష్మిలా మసలుతూంది. ప్రసాదరావుకి సరూ అంటే అమితప్రేమ. ఆ రోజు ఆఫీసునించి ఇంట్లోకి వస్తూఉండగా తోటలో ఆడుకుంటూన్న శారద పరుగుపరుగున వచ్చి "అన్నయ్యా, ఆ పొట్లం నాకు ఇవ్వవూ" అంటూ చేతిలోని పొట్లంలాక్కుని వెళ్ళిపోయింది. హాల్లో తల్లి ఎదురుపడి "శంకరం మావయ్యకి సుస్తీగా ఉన్నదని కబురు వచ్చింది." అన్నది బెంగపడుతూ.

"ఏం సుస్తీ, మొన్ననే ఉత్తరం వ్రాశాడు"

ఏవిటో పెద్దవాడయాడు. మన్నిరమ్మని కబురుపంపాడు. రాత్రి ప్రయాణానికి అన్నీ ఏర్పాట్లుచేస్తున్నా. వస్తున్నావా?"

"రానూ మరి, రెండు రోజులు ఆఫీసు లేదు కూడాను"

కాస్తముందరగా వెళితే దోవలో పళ్ళు అవీ తీసుకుందాం! అంటూన్న తల్లి మాటలకి తలతిప్పుతూ మేడమెట్లు ఎక్కబోతూ ఉండగా—

"చూడు అన్నయ్యా! భద్రం ఎలా కొట్టాడోను" అంటూ అన్నగారి చేతుల్లో తలదాచుకున్నాడు. కన్నీళ్ళతో వచ్చిన రామాన్ని దగ్గరగా తీసుకుని, "ఏంచేశావు. ఎందుకు కొట్టాడు. చూడు అమ్మా దవడ ఎలా వాచిందో కందిపోయింది"అన్నాడు.

"నా గాలిపటం లాక్కున్నాడు. వద్దంటూ ఉంటే చింపిపారేశాడు. అన్నయ్యతో చెప్తాను అనగానే కొట్టి పారిపోయాడు"

"వాళ్ళతో ఆటలకి వెళ్ళకు. ఇందా? గాలిపటం కొనుక్కుని ఇక్కడే ఆడుకో" అంటూ తమ్ముణ్ని సమాధానపరచి పంపేసి పైకి వెళ్లాడు. నవ్వుతూ ఎదురుగా వచ్చే సరూ ఆ రోజు కనపడక పోయేసరికి సిగరెట్టు వెలిగించి పత్రిక తీసి కుర్చీలో కూచున్నాడు, కారణం ఏమయిఉంటుందా అనుకుంటూ. ఇంతలో గాజుల చప్పుడుకి తలఎత్తి చూశాడు కాఫీబల్లమీద పెట్టివెళిపోతున్న సరూని ఆపి "ఎందుకు అలా ఉన్నావు? ఒంట్లో బాగాలేదా?" అన్నాడు. సరూ ముఖం ఎర్రబడి ఉంది. కన్నీరు ఆగకుండా ప్రవహిస్తూంది. ప్రసాదరావు ఇదిచూసి ఖంగారుపడుతూ ఎన్ని ప్రశ్నలువేసినా ఆమె జవాబివ్వక పోతే అమ్మని పిలుస్తానని చెప్పేశాడు. కారణం కనపడదు; సరూ కన్నీళ్ళు ఆగడం



ఇంతలో గాజులచప్పుడుకి తలఎత్తి చూశాడు. కాఫీ బల్లమీదపెట్టి వెళిపోతున్న సరూని ఆపి
"ఎందుకు అలా ఉన్నావు? ఒంట్లో బాగాలేదా?" అన్నాడు.

లేదు. "చెప్పవా సరూ? నేనే నీకేమయినా కష్టంకలిగించానా?" అంటూ గడ్డంపైకి ఎత్తి కళ్ళల్లోకి చూశాడు.

"ఇంత ఆలస్యంగా పైకివస్తే నేను భరించలేను. వెయ్యి కళ్ళతో మీకోసరం కాచుకునిఉన్న నన్ను మరిచిపోతున్నారు." అన్నది ఏడుస్తూ.

"అరె! ఇంతకీ ఇదా సంగతి శారద, రామం, అమ్మ, ముగ్గురూ ఒక్కసారిగా కనపడ్డారు. కాస్త ఆలస్యం అయింది అంతే పిచ్చిదానా? దీనికి ఇంత ఏడుపా? ఇంక మీద నిన్ను చూసిగాని వెళ్ళను. సరేనా?"

"సరూ! ప్రసాదు బట్టలు తీసిపెట్టు. పెట్టెపైకి పంపుతున్నాను" అంటూ అత్తగారు రావటంచూసి సరూ గోడవైపుకి తిరిగి ముఖం తుడుచుకుంది.

"మావయ్య సంగతి ఇంకా నేచెప్పనే లేదూ. సరూ; 8 గం. రైలుకి అమ్మ నేనూ వెళుతున్నాం" సరూకూడా వస్తే అమ్మ."

"పోనిద్దూ అదెందుకూ; సరూ వస్తే రాజం శారదా వస్తారు. అదీగాక అక్కడ దానికి ఏం బాగుండదు"

"నువ్వు పదమ్మ వస్తున్నాను" ఆమాటల అర్థం తల్లి ఇట్టే గ్రహించి కిందికి వెళ్ళిపోయింది. ఊరుకివెళ్ళి తీరాలన్న మాటవిని సరూ తనుకూడా వచ్చితీరాలన్నది. ఏమయినా సరే కనురెప్ప పాటు కాలం వదిలి ఉండలేనన్నది. ఇంటిల్లుపాదీ బయలుదేరారు.

"మరీ చిత్రం సరూ! రెండు రోజులు పాటువదిలి ఉండలేవా పిచ్చిదానా? అక్కడికి వస్తున్నావుకాని ఇద్దరూ ఇలా కూచోడానికి కూడా వీలు కాదు. బోలెడు బలగం. వాడిని నిమిషం వదలరు" అన్నది నవ్వుతూ అత్తగారు.

ఊరినించి వచ్చారే గాని సరూ మాత్రం మామూలుగా లేకపోయే సరికి అత్తగారు ఆలోచనలో పడ్డది. రామం, శారద వదిన్ని పలకరించటానికి భయపడుతూ దూరంగా ఉండిపోయారు.

ముభావంగా ఉన్న సరూని చూసి

# ★ పనివాడు ★

నవ్వుతూ "ఎప్పుడూ నీతోనే ఉండలేదని ఇంతకోపం అయితే ఎలాగ సరూ! కథల లోలాగా, సినిమాలలోలా ఇద్దరం ఎదురుగా కూచోటానికి సాధ్యమా చెప్పు? ఏదీ, మీ ఊరికి పోదాంపద; మీవాళ్ళు ఎవ్వరితో పలకకుండా నాతోనే కూచుంటావేమో చూస్తాను."

"నేను వెళితేకదా మీరు రావటానికి; అన్నది సరోజ అమిత కోపంతో.

"అందుకేనా మీవాళ్ళెంత పిలిచినా పండక్కి కూడా వెళ్ళింది. పద, నేనూ వస్తాను, ఒక్క సత్యవతి కనపడితే చాలు నా సంగతే మరిచిపోతావు. అవునా?"

"మిమ్మల్ని మరిచిపోయి తిరగాలని ఉన్నాదా! అబ్బ; ఏం కోరికలండీ. మీ మనస్సు రాయి."

"ఇంత పిచ్చిదానివయితే ఎలా సరూ? నాకు ఎన్ని పనులు. బోలెడు బంధువులు. ఇవన్నీ వదిలి నీతోనే కూచొని ఉండగలనా చెప్పు సరూ?" అంటూ సరోజని లాలిస్తూ, ఊరిలో తిరిగిన దానికీ సరూ తో ఉండని దానికీ బతిమాలుకుని కోపం పోగొట్టేసరికి బ్రహ్మాండమయింది ప్రసాదుకి.

"మీరు నన్ను ఏమన్నా అనండి. ఆఫీసు నించి మీరు వచ్చేవరకూ కాలంగడపగలను అంతే. ఆపైన మీరు నాకళ్ళ ఎదురుగా కనపడక పోతే ఏమయిపోతానో నాకే తెలియదు. మీరే నన్నిలా చేశారు. అదిగో ఆ పత్రిక అలా పారెయ్యండి."

"అయ్యో పిచ్చిదానా? పత్రికవంక చూడకూడదా! పోనీ నువ్వు చదువు, నేవింటాను, ప్రపంచంలోని అన్ని సంగతులూ తెలుసుకోవాలి. ఈ పేజీ చదువు" అంటూ సరోజచేతికి పత్రిక అందించి నవ్వు వాల్చాడు.

"అన్నయ్యా! అమ్మపిలుస్తూంది."

"వస్తున్నా" అని లేవబోయేసరికి సరోజ ఆపేసింది.

"ఎందుకో అడుగు శారదా."

"ఎవరో మన ఊర్నించి వచ్చారట" అంటూ శారద వెళ్ళిపోయింది.

"ఊహూ... మీ ఊరువాళ్ళే అయితే కొన్ని ఘంటలదాకా రారు. వెళితే ఒప్పుకోను."

"వెళ్ళకుండా! వాళ్ళేమనుకుంటారు? కొంచెమైనా జ్ఞానం ఉందా నీకు? ఇంటికొడలివివచ్చి మర్యాదచెయ్యాలి" అంటూ తొందరగాలేచి ప్రసాదు వెళ్ళబోతూ ఉండగా, సరోజ చిన్నబుచ్చుకుని తలుపు మూల నిలబడిపోయింది.

"ఏంరా; ప్రసాదం" అంటూ తల్లి మళ్ళీ పిలవగానే సరోజ జడలాగి ప్రసాదు వెళ్ళిపోయాడు.

* * *

"ఏం సరూ; ఇంత పరధ్యాన్నంగా ఉన్నావు. నన్ను కూడా మరిపించిన నీ మనస్సులోని సంగతి చెప్తావా లేదా? అమ్మదొంగా; ఇదంతా నన్ను పరీక్షించటానికి కాదుకదా." అంటూ కూచున్న సరోజని పరుపుమీదికి తోసివేసి పరీక్షగా చూసి నవ్వాడు ప్రసాదు."

"మావాళ్ళని చూడాలని ఉంది ఊరికి వెళుతున్నా." అన్నది పక్కమీద నించి లేస్తూ.

"ఓస్, ఇదొక బెదిరింపు. నేను రాకండా నే వెళుతున్నావా?"

"ఆ" అన్నది దిండ్లుసరిచేస్తూ తలతిప్పి.

"ఏదీ ఇటుచూడు, నిజం నీకళ్ళల్లో తెలిసిపోతుంది" అంటూ సరోజముఖం తన వైపుకు తిప్పుకున్నాడు. సరూ అతన్ని తిన్నగా చూడలేక భుజంమీద తల ఆనించి "మీరు రాకండా నే వెళ్ళను" అన్నది మెల్లిగా. ప్రసాదు నవ్వుకుంటూ తలలోని పువ్వులు సర్దాడు.

"అబ్బాయి! కాము వచ్చాడురా" అని తల్లి కేక వేసేసరికి.

"ఎప్పుడూ" అంటూ కిందికి పరుగెత్తాడు ప్రసాదు.

"ఏంరా. ఇలా ఊడిపడ్డావు?"

"నా ఉత్తరం అందలేదా! అందీ మరిచినట్టుగా నటిస్తున్నావా?"

"చాల్లేరా: అమ్మా! ఇవ్వటం మరిచిపోయావా?"

"వదినదగ్గరఉంది అన్నయ్యా! నేనే ఒక ఉత్తరం ఇచ్చాను" అంటూ కాము అందిచ్చిన పొట్లాన్ని నవ్వుతూ తీసుకుంది శారద. ప్రసాదు చేతులు నలుపుకుంటూ పైకిచూసి "సరూ! సరూ! శారదా వదిన్ని పిలుచుకురా" అంటూ స్నేహితులిద్దరూ కబుర్లలో పడిపోయారు.

"అన్నయ్యా! వదిన నిన్నే రమ్మంటూంది"

"రారా! పైకి పోదాం"

కామేశంతో గదిలోకి వచ్చి "సరూ! ఇడుగో కామేశం. మేం ఇద్దరం ఒక్కటిగా చదువుకున్నాం. ఒక్కసారి విడిపోయాం. ఆ విడిపోవడంతో తలోమూల. ఇతను డాక్టరుగారు, ఎవరిని అనుకున్నావో మరి. ఈవిడగారు నా ధర్మపత్ని పేరు సరోజ బి. ఏ." అంటూ నవ్వుకుంటూ మళ్ళీ కబుర్లల్లో పడ్డారు.

"కాఫీ చల్లారిపోతూంది"అన్నదిసరోజ. వాళ్ళు వినిపించుకోలేదు. మళ్ళీ చెప్పింది. తిరిగన్నా చూడలేదు. సరోజ కోపంతో పక్కపాడిడబ్బా విసురుగా బల్లమీదపెట్టి వెళ్ళిపోయింది.

* * *

"వదినా? అన్నయ్య సినీమాకి రమ్మంటున్నాడు"

"రానని చెప్పు" అన్నది అమితకోపం సరోజ, జడరిబ్బను బిగిస్తూను. శారద మళ్ళీ వచ్చి "అమ్మా! నేను వెళుతున్నానే, వదిన రానంది" అంటూ పట్టుపావడాతో ముస్తాబయి పరుగెత్తి వెళ్ళిపోయింది. తోటలోకి వెళ్ళి ఎండిన మల్లెచెట్టు ఆకులు విదిలిస్తూ


కేసరి·రత్నత్రయము

లోధ్ర

గర్భాశయ రోగ నివారిణి

స్త్రీల వ్యాధులన్నింటికి, హిష్టిరియా, కీళ్ల నొప్పులు, నిద్రలేకపోవడం. అజీర్ణం. మలబద్ధకం, దగ్గు, ఉబ్బసం, తలనొప్పి, నడుంనొప్పి మున్నగువాటికి శ్రీరామరక్ష.

అమృత

రక్తాన్ని పరిశుభ్ర పరచగల దివ్యౌషధం

పాండువ్యాధి, అజీర్తి మలబద్ధకం బ్రెయిన్-ఫాగ్. అశక్తత, జ్ఞాపకశక్తి విహీనత, మందబుద్ధి, చర్మరోగాలను ఇట్టే కుదురుస్తుంది.

ఆర్క

జ్వర రోగ నివారిణి

ఇన్ఫ్లూయెంజా. టైఫాయిడ్, మలేరియా మున్నగు అన్నిరకముల జ్వరములకు దివ్యౌషధం. స్ప్లీన్ లివర్ వ్యాధులకు కూడా శ్రీరామరక్ష.

కేటలాగు కొరకు వ్రాయండి.

కేసరి కుటీరం లిమిటెడ్

రాయపేట : మద్రాసు-14.

ఒరిస్సా, నైజాము. ఆంధ్ర. తమిళ జిల్లాలకు ఏజంట్లు

శ్రీ సీతారామ జనరల్ స్టోర్సు

బరంపురం. సికింద్రాబాద్. బెజవాడ మధుర.

గాలిచప్పుడుకి ఎక్కడవింకదిలినా ప్రసాదు తనకోసం వస్తున్నాడని అటూ ఇటూ కలి చూసింది సరోజ.

స్నేహితులు సినీమానించివచ్చి భోజనాలు ముగించి లేచారు.

"అమ్మా! సరూ నిద్రపోతూందా?"

"అవునురా. ఒళ్ళు బాగాలేదని అన్నం కూడా తినకండా పైనే పడుకుంది. ఇంద ఈపాలు దానికి ఋయ్యి వేడిగా ఉంటేనే గాని తాగదు. తీసుకెళ్ళు!!

"అంటూ తల్లి అందించిన గ్లాసు తీసుకుని "వస్తారా" అంటూ పైకి వెళ్ళాడు.

దీపంకూడా లేని చీకటిగదిలో ముసుగు బిగించి పడుకుని ఉంది సరోజ. నిద్రలో లేదని తెలుసుకుని దీపంవేసి ముసుగులాగి ముఖం తన వైపుకు తిప్పుకుని నవ్వాడు ప్రసాదు.

"అన్నం ఎందుకు మానావు? నామీద కోంవస్తే అన్నం ఏం చేసింది! అబ్బ! ఎంతకోపం. నీ గడ్డం చూస్తేనే తెలుస్తోంది. పూర్వం సత్యభామ ఇలాగే అలిగిందేమో. ఏదీ నీ కృష్ణుణ్ణి శిక్షించు.........సరూ: ఇదిగో పాలు, అమ్మ వెంటనే తాగెయ్యమని చెప్పింది. అయి దేళ్ళకి కనపడ్డాడు కాము. నీకు సత్యవతి ఎంతో నాకు ఇతనూ అంతే"

"చాల్లెండి. నేను ఉన్నానని ఇప్పుడు జ్ఞాపకం వచ్చానా? నాకు ఏ స్నేహితులూ ఎవ్వరూ లేరు, ఆమాట మాత్రం అనవద్దు. మీఇష్టం వచ్చినట్లు తిరగండి, నాజోలికి రావద్దు"

"రమ్మంటే రానన్నావు. అతని భార్య వస్తోంది. చూడు మరి ఎలాకలిసిఉంటుందో. అతనితో అన్నిచోట్లకీ వెళుతుంది. చదువుకొని చాదస్తపుది కూడాను. నువ్వు ఆవిడ దగ్గిర నేర్చుకోవాలి"

"మీమాటలు చాలు. నా బదులుకూడా మీకే నేర్చుకుని వాళ్ళతో తిరగండి. వెళ్ళండి"

"ఎక్కడికి వెళ్ళనూ?" అంటూ ఒకటే నవ్వుతూ సరూని సమాధానపరచి నవ్వించి పాలగ్లాసు అందించాడు.

"నిజంగా మాట తప్పరాదు. ఇంక ఒప్పుకోను" అంటూ సరోజ ఆనందంతో అంతా మరిచిపోయింది.

ఆ రోజు ఉదయం బండీ ఆగగానే ప్రసాదు తల్లి ఎదురుగావెళ్ళి పంకజమ్మని పిలుచుకు వచ్చింది. హాల్లో అంతా కూచున్నాక సరూని పిలుచుకువచ్చి స్నేహితుడి భార్యకి పరిచయం చేశాడు. పంకజమ్మ సరూతో చాలా కలిసి మెలిసి తిరిగి రెండు రోజులయాక వాళ్ళబంగళాకి వెళ్ళిపోయింది. వాళ్లూ అటు వెళ్ళగానే వాగ్దానాలుజ్ఞాపకం చేసి ఈసారి చాల కఠినంగా శాసించింది సరోజభర్తని. ఆఫీసునించి తిన్నగా ఇంటికి రావటం ముఖ్యం. ఎక్కడికీ వెళ్ళనని మాట ఇచ్చి, మాటప్రకారం నడుస్తూ వచ్చాడు ప్రసాదు.

ఒకరోజు రాత్రి 10 అయినా ప్రసాదు రాలేదు. సరోజ గాభరాతో అత్తగారిని లేపిఅడిగింది. ఆవిడ బద్ధకంగా "ఆ. కాముకి రాత్రిడ్యూటీఅయితే వెళ్లాడేమో" అన్నది నెమ్మదిగా. పైకి వెళ్ళి సరూ తెల్లవార్లూ కళ్లు అప్పగించి అటూఇటూచూస్తూ కాలం గడిపింది. తెల్లవారి ప్రసాదు రావటంచూసి ముడుచుకుని పడుకుంది.

"సరూ! ఆఫీసు మేనేజరుకి చాల జబ్బుచేసి ఆస్పత్రీలో చేరాడు. రాత్రంతా నేనూ, కాము అలా కూచుండి పోయాము" అంటూ కోటు కుర్చీమీద విసిరి, "కాస్త వేడి కాఫీ తెద్దూ! మళ్ళీ వెళ్ళిపోవాలి"

ఆమాటలు విని సరూ మంచంమీద కాళ్లు జాపుకుని కూచుని "ఊళ్ళో ఎవరికి ఏం వచ్చినా మీ నెత్తినే వేసుకుని తిరుగు

(42-వ పేజీ చూడండి)



# ★ పసివాడు ★

(23-వ పేజీ తరువాయి)

తారా కబురన్నా లేదే! నేను ఏమయి పోతాననే?"

"ఏమయిపోతావు? అడవిలో ఉన్నావా, వీరున్నా అనటానికి? సరూ! నిన్ను బతిమ లాడే ఓపికకూడా లేదు. రాత్రంతా నిద్రన్న మాటలేదు"

"రాత్రంతా నాకూ నిద్రలేదు. ఒకటే జ్వరం" అంటూ ముసుగు బిగించిన సరోజని చూసి విసుక్కుంటూ కిందికివెళ్ళి కాఫీతాగి పైకివచ్చి సరూని పలకరించకుండానే వెళ్ళి పోయాడు. ముసుగులోంచి అంతాచూస్తున్న సరూకి, అభిమానంఆవేశం, రోషం ఎక్కువ అయి ఎక్కిళ్ళతో ఏడుస్తూ పైనించి దిగనేలేదు.

సాయంత్రం కామేశం, పంకజమ్మ, ప్రసాదు, గదిలోకి రావటంచూసి మంచం దిగి మూలగా నిలబడింది.

"కామూ! సరూకి జ్వరంగా ఉంది. చూడరా" అన్నాడు ప్రసాదు. ఆమాటలు విని సరూ వెళ్ళిపోబోతూ ఉండగా పంక జమ్మ ఆపింది. కామేశం సరూనిపరీక్షించేసి "నా చేతికి అందని జబ్బు ఏదో నీకే తెలి యాలి" అన్నాడు. పంకజమ్మ పక్కన నవ్వి "మనం పోదాం రండి" అంటూ కామేశాన్ని పిలుచుకుని వెళ్ళిపోయింది.

"కొంప మునిగిపోయినట్లు అలాగ అయి పోయావేం? మామూలు గొడవకేనా నీమాతి బిగింపు?" అంటూ సరూ చెయ్యి పట్టుకు లాగి కుర్చీలో కూలేసి కోపంగా అడిగాడు. సరూ తల వంచుకుని గాజులు సరిచేసు కుంటూ "నావల్లో..."అంటూ ఉండగానే ఆమె మాటల్ని ఆపేసి.

"నీతోటిదేనా ఆవిడ. సిగ్గు సిగ్గు. ఎవ రన్నా ఏమనుకుంటారు. పద కిందికి" అన్నాడు.

"నన్ను చంపకండి. నేను రాను"

"నువ్విలా మూలకూచోటం ముభావంగా ఉండటం జబ్బు అన్నాడు కాము తెలుసా?"

"నా బదులు మీరు తిరుగుతున్నారుగా, ఇన్ని ఊళ్లు ఉండగా అతనికి ఇక్కడికే బదిలీ కావాలా, ఇంతకీ నా ఖర్మగాని"

"ఛీ నోరుమూసుకో. మూగదా అంటు న్నారు అంతా. బయటికి పోదాంరా"

"మూగదాన్ననే చెప్పండి, ఒక్కమాటు చెప్పిందే మళ్ళీ మళ్ళీ చెబుతున్నా, మీరు తప్ప నా కంటికి ఇంకెవ్వరూ మనుష్యుల్లా గానే కనపడరు; ఎవరితో మాట్లాడలేను. అంతే. ఇంక నన్ను వాగించకండి" అంటూ చేతులు ముఖానికి కప్పుకుంది, కన్నీళ్ళు కనిపించకుండా.

"ఎంతపిచ్చి నీకు సరూ! నిన్నేం చెయ్యను చెప్పు? కొప్పడనా? విసుక్కోనా, వెళ్ళిపోనా; ఏదీ చెయ్యలేను. ఉత్తపిచ్చి పిల్లవి సరూ నువ్వు. నిన్ను ఏమాత్రం కష్ట పెట్టకూడదని అనుకుంటాను గాని...ఉండ లేను." అంటూ సరూని పక్కమీద పడుకో బెట్టి దుప్పటి కప్పాడు. "సరూ! ఏదీ ముసుగు బిగించూ, నీ కోపంకూడా ఎంతో ముద్దుగా ఉంటుంది ఇంక నిన్ను కష్టపెట్టను సరేనా; ఏదీ ఇలాచూడు." అంటూ వాగ్దా నాలుచేసి ఒప్పించి సరూని నవ్వించాడు. కామేశం ప్రసాదు బాధ తెలుసుకుని రావటం తగ్గించి వేశాడు. సరూ చాల సంతోషంగా ఉంది. సరూ ఆనందం, తన ఆనందంగా ప్రసాదు అందర్నీ మరిచి పోయాడు.

* * *

"సరూ! పిల్లవాడు నీ పోలికా? నా పోలికా?"

"అంతా నీ పోలికేరా" అంటూ అత్త గారు సరూ చేతుల్లోని పిల్లవాణ్ణి తీసుకో గానే.

"అమ్మా! వీణ్ణి నువ్వు పెంచమ్మా. మా ఇద్దరికీ మధ్య తగాదాలు తెస్తున్నాడు"

"పెంచు కోనురా నాకన్న తండ్రిని.ఏం తగూలు తెస్తున్నావే నాన్నా"అంటూ తల్లి పిల్లవాణ్ణి ఉయ్యాలలో పడుకోపెట్టి ముద్దు లాడుతూ ఉండగా శారద పిలిచిన కేకలకి కిందికి వెళ్లింది.

"ఏమండీ! కాఫీ తేనా!"

"నీ ఇష్టం, నీ చిత్తం. ఉయ్యాల్లో వాణ్ణి అడుగు వాడు ఆజ్ఞఇస్తేనే కదూ నువ్వు కదిలేదీ"

"అదేమిటండీ అలా అంటారు"

"ఏంఅన్నాను.నువ్వన్న మాటికంటేనా! నేను అసలు ఉన్నానో లేదో నీకు తెలియ కండా ఉంది. నా సంగతే నీకు పట్టలేదు, నావైపు తిరిగన్నా చూడవు."

"పోదురూ మరీని. వాడిని నేను చూడక ఎవరు చూస్తారు?"

"అదే నేనూ అనేదీని, వెధవ ఇంత ఉన్నాడు. నీ మనస్సునీ, నిన్నూ, అంతా తనవైపు లాక్కున్నాడు, నేను ఏకాకిని"

"అవేం మాటలు, ఊరుకోండీ"

"ఆహా...ఊరుకోను నవ్వులుకాదు తెలి సిందా; నా సంగతీ నన్నూ తప్ప ఇంకెవ్వ రినీ చూడనని నువ్వే అన్నావా? చూడ కూడదు అంతే." అంటూ ప్రసాదు లేచి కోపంతో పచార్లు చేస్తూంటే సరూ భయ పడిపోయి, పసివాణ్ణి ఉయ్యాలలో పడుకో పెట్టి ప్రసాదుని కుర్చీలో బలవంతంగా కూచోపెట్టి తల నిమురుతూ కన్నీళ్ళతో "వాడు మీవాడు కాదా? వాడిని వదిలి ఉండగలరా మీరుమాత్రం......" అంటూ ఉండగా పసివాడు గుక్కపట్టాడు. ఉయ్యాలలోని పిల్లవాణ్ణి ఎత్తుకుని సమాధాన పరచడం చాతగాక ప్రసాదుకి అందిం చింది.

"తీసుకోండి అబ్బ! ఇంత కోపంఅయితే ఏం చెయ్యను"

"అమ్మకి ఇచ్చేసిరా, నానించి నిన్ను దూరం చేశాడు వాడు. నన్ను ఎవరుచూసు కుంటారు"

"ఎవరినిరా" అంటూ తల్లి రాగానే ఇద్దరూ సిగ్గుపడుతూ, పసివాణ్ణి ఆవిడచేతికి అందించారు. ★




రాజూ - పేదా
వెల: 2-0-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు-1